MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 250 | సోమవారం 1 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## 'సూపర్‌సిక్స్' అమలుకు

# కట్టుబడి ఉన్నాం

గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణం

గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదు

తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టాం

పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం

'పోలవరం' పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు







**అంకుశం ప్రత్యేక ప్రతినిధి మలకపల్లి**

ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని చంద్రబాబు అన్నారు. తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పేదలను చులకనగా చూడొద్దని ఆదేశాలిచ్చానన్నారు. పింఛన్ తీసుకోనివారికి తర్వాతి నెలలో అందజేస్తున్నామని తెలిపారు. 'పోలవరం' పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు - మిగతా 2లో

## మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు

### మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితుడు తమను మోసం చేశాడని ఓ వ్యక్తి లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితులు మోసం చేశారని తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు మరికొన్ని ఫిర్యాదులు కూడా మంత్రికి అందాయి. మంగళగిరి నియోజకవర్గం కంతేరులో తమ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని విక్రయించగా.. బాకీ ఉన్న నగదు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఉండవల్లికి చెందిన విజయలక్ష్మి మంత్రికి తెలిపారు. గ్రామానికి చెందిన విష్ణు, రాము తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక జన్యు వ్యాధితో బాధపడుతున్న తమ 9 నెలల బాలుడికి వైద్యసాయం అందించి చిన్నారి ప్రాణాలు - మిగతా 2లో



## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా

# రాజీ పడలేదు

సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర

పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి

లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం

పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే.



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువ విభాగ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది.. .. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. - మిగతా 2లో

## ఆగస్టు 15 నుంచి

# మహిళలకు ఉచిత బస్సు ప్రారంభిస్తున్నాం

- వితంతు పింఛన్లు వచ్చే నెలలోగా పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నాం
- జగన్ అనే భూతాన్ని వెయ్యి అడుగులు గొయ్యి తీసి కప్పి బయటకు రాకుండా చేస్తాం
- జోరువానలో పింఛన్ల పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం జూలై 1**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండల ఉమిలాడ పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయాన్నే మంత్రి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 2023 నుంచి వితంతు పింఛన్లు నిలిపి వేశారని ఆరోపించారు. దీనికి 'స్పౌజ్ కేటగిరీ'గా నామకరణం చేశామని వచ్చే నెల నుంచి వితంతు పింఛన్లు అందజేస్తామని వెల్లడించారు. చదువుకునే ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి తల్లుల ఖాతాల్లో నగదు వేయడం - మిగతా 2లో

# 'సూపర్‌సిక్స్' అమలుకు కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని చెప్పాం. వైకాపా హయాంలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును భ్రష్టు పట్టించారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. పోలవరాన్ని పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు. ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయి. 2027 నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తాం. రాష్ట్రంలోని పర్యటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతాం. అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచుతాం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నాం. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం. తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు జమ చేశాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రతో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు నెలకొల్పాం.

### గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే తాట తీస్తా


పోలవరానికి కేంద్రం 12,500 కోట్లు కేటాయించింది. రైల్వేజోన్ మంజూరు చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు ఇచ్చి ఆదుకున్నారు. ఏడాదిలో రాష్ట్రానికి రూ.9.5లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.5లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. యువతకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. మెగా డీఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు వస్తాయి. డీఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నిరుద్యోగ భృతికి త్వరలోనే శ్రీకారం చుడతాం. నిరుద్యోగ యువతకు కుటుంబపెద్దగా అండగా ఉంటా. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని చూడటమే లక్ష్యం. ప్రతి కుటుంబానికి సంక్షేమంతో పాటు సంపాదనకు మార్గం చూపుతాం. పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇప్పటికే లక్ష కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రానికి




రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. అప్పులు తీర్చాలి.. వడ్డీ కట్టాలి.. సంపద సృష్టించాలి. గంజాయి, డ్రగ్స్ తీసుకునేవారు.. విక్రయించేవారిని ఉపేక్షించేది లేదు. అలాంటి వారి తాట తీస్తా. ఆడపిల్లపై చేయి వేస్తే ఈ భూమిమీద అదే చివరి రోజు. పోలీసులు సీసీ కెమెరాలు, టెక్నాలజీ సాయంతో తప్పు చేసేవాళ్లను పట్టుకోవాలి. రౌడీయిజాన్ని సహించను. తెలంగాణలో ఆదాయం ఉన్నా.. ఏపీలో ఇచ్చే పింఛనుతో పోటీలో దరిదాపుల్లో కూడా లేదు. నూటికి 13 శాతం మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే" అని చంద్రబాబు అన్నారు.

## రైతులకు చెల్లించాల్సిన సిఎంఆర్ బకాయిలు - తక్షణం చెల్లించాలని రైతుల తరుపున తహసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యేసత్తి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 01:** బిక్కవోలు మండల తహసిల్దార్ కార్యాలయంలో, ధాన్యం అమ్మిన రైతులకు రావలసిన సిఎం ఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలని, గత సంవత్సరం ప్రస్తుత సంవత్సరం కలిపి అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ఒక్కో రైతుకు ?40,000 ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరుతూ, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిక్కవోలు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా మోసం చేసింది. ఎన్నికల సమయంలో వాగ్దానించిన అన్నదాత సుఖీభవ కింద ప్రతీ సంవత్సరం ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున ఇవ్వాలని చెప్పి, ఇప్పటివరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. అలాగే, %జవీ=% ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 24 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని చెప్పి, రైతులకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ శాసనసభ్యుడుగా సొల్లు రామకృష్ణారెడ్డి , ఈ విషయంలో స్పందించాల్సిన బాధ్యత ఆయనపై ఉందని, కానీ ఆయన కక్ష సాధింపు రాజకీయాలకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యుడు ,మిల్లర్లతో కుమ్మక్కు అవ్వటం వలన రైతు ఎకరానికి సగటున ?10,000 వరకు నష్ట పోతున్నారు అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.రైతుల ఆశలు ఆవిరయ్యేలా కాకుండా ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకుని వెంటనే బకాయిలు చెల్లించాలి. లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది" అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.

# సంక్షేమం అమలులో కక్ష సాధింపుల్లేవ్...

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
వైసీపీలో ఉన్న పేదలకూ పథకాలు వర్తింపు
త్వరలో రెండు విడతలుగా ఇళ్ల స్థలాల

**అంకుశం ప్రతినిధిపెనుకొండ/సత్యసాయి, జులై 1:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేరవేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాజకీయ కక్ష సాధింపులకు తావు లేకుండా, అర్హులు వైసీపీ క్యాడర్ లోనూ ఉన్నా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. పెనుకొండ మండలం వెంకటగిరి పాళ్యంలో మంగళవారం మంత్రి సవిత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ,ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ సీఎం చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ అమలు చేయని విధంగా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,717 కోట్లతో 63.77 లక్షలకు పైగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో కో 114 కోట్ల రూపాయలతో 2.63 లక్షల మందికి సామాజిక పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.





ఉచిత ఇసుకతో పాటు మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లను సైతం ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. మెగా డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించడంతో పాటు కియా పరిశ్రమను ఏర్పాటు చేయడంతో పెనుకొండతో పాటు జిల్లా రూపురేఖలే మారిపోయాయని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.
వైసీపీ క్యాడర్ కూ సంక్షేమం వర్తింపు కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ వర్తంప చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వైసీపీకి మద్దతుగా ఉన్న పేదలకూ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. త్వరలోనే ఇళ్లు అంజేయనున్నామని, అర్హులు వైసీపీలో ఉంటే వారి సొంతిళ్లు కల నెరవేరుస్తామని వెల్లడించారు. రెండు విడతులుగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మంత్రి సవిత తెలిపారు. వెంకటగిరి పాళ్యం నుంచి కోన మల్లికార్జున స్వామి దేవాలయం వరకు వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని మంత్రి సవిత వెల్లడించారు. మక్కాజపల్లి తండాకు కూడా బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఇప్పటికే వెంకటగిరి పాళ్యం రూ.30 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు , స్థానికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తమిళనాడులో భారీ పేలుడు

తమిళనాడులో ఘోర ప్రమాదం జరిగింది. పటాకుల తయారీ ప్రముఖ కేంద్రం శివకాశిలోని ఓ గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరగొచ్చని అధికారులు చెబుతున్నారు. పేలుడు ధాటికి సత్తూరులోని బాణసంచా యూనిట్‌పై దట్టమైన పొగ అములుకుంది. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని బాణాసంచా గోడౌన్ నిర్వాహకులు చెబుతున్నప్పటికీ.. తరచూ ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.

## థాయిల్యాండ్ ప్రధాని షినవత్రాపై వేటు

**థాయిల్యాండ్:** థాయిల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రాపై వేటు వేశారు. ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఇవాళ ఆ సస్పెన్షన్ విధించింది. పొరుగు దేశం కంబోడియాతో జరిగిన ఫోన్ సంభాషణ కేసులో విచారణ చేపట్టిన కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రధానమంత్రి పదవి నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు 7-2 తేడాతో తీర్పును వెలువరించింది. జూలై ఒకటో తేదీ నుంచి ప్రధాని షినవత్రా సస్పెన్షన్ అమలులోకి రానున్నది. కంబోడియాతో బోర్డర్ చర్చలు నిర్వహిస్తున్న వేళ.. షినవత్రా తన విలువలు మరిచినట్లు కన్జర్వేటివ్ సేనేటర్లు ఆరోపించారు. ప్రధాని ప్రవర్తన వల్లే బోర్డర్ సమస్య మరింత జఠిలమైందని,

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు

-మొదటిపేజీ తరువాయి

వాళ్లందరిచేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసే పోటీచేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు. .. ఎన్నికష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం అనేది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే.. మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్నవారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి.

### పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ

.. మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీచేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి, ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి అని వైఎస్ జగన్ సూచించారు. ఈ భేటీలో యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు హాజరయ్యారు.

## మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు..

-మొదటిపేజీ తరువాయి

కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాడ సాయిరాం కోరారు. రూ.కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ చేయించాలని.. ప్రభుత్వం తరపున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనలను పరిశీలించిన లోకేశ్.. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

జరిగిందని అన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం వలన 10 లక్షల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని కొనియాడారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అని అన్నారు. మరో ముఖ్య మైన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అగస్టు 15 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి రూ. 2,400 కోట్లు ఆర్థిక భారమైనా కూడా ఉచిత బస్సు పథకం అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తీవ్ర స్థాయిలో మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని, అదేవిధంగా చేసిన పనులకు రూ. 1, 35 లక్షల రూపాయిలు పాత బకాయిలు ఉన్నాయని అన్నారు. పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేశారని, అమ్మ ఒడి పథకం అని చెప్పి ఎంత మంది ఉంటే అంత మందికి నగదును ఇస్తామని చెప్పి ఒక్కరకి మాత్రమే నగదును ఇచ్చి మోసం చేసారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మత్స్యకారుల అభ్యున్నతిని విస్మరించారని, వారికి పరికరాలు ఇవ్వలేదని, చేపల వేట నిషేధం సమయంలో భృతి కింద రూ.10 వేలు తప్పా మరేమి ఫలితాలను ఇవ్వలేదని ఆరోపించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల వద్దకు పరామర్శలకు వెళ్లడం, బెట్టింగ్ బ్యాచ్ వ్యక్తుల విగ్రహాలను ఆవిష్కరించడం తప్పా ఇంకేం పని లేదన్నారు. వైసీపీ నేతలు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని వెయ్యి అడుగుల లోతు గొయ్యి తవ్వి అందులో కప్పి బయటకు రాకుండా చేస్తామని తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో ఒక్క సీసీ రహదారి కూడా శంకుస్థాపన చేపట్టలేదని, నేడు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పరామర్శల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, సొంత కార్యకర్తను కారు కిందపడి చనిపోతే పరామర్శ చేయకుండా గంజాయి బ్యాచ్ వద్దకు, అవినీతి చేసి జైళ్ళకు వెళ్లిన పలువురుని పరామర్శించడం రాజకీయ నాయకుడు లక్షణమా అని ప్రశ్నించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం ఉమిలాడ గ్రామం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఉమిలాడ పంచాయతీ పరిధిలో రూ.1.62 లక్షలతో రహదారిని ప్రారంభించారు. అదేవిధంగా అంతర్గత సీసీ రహదారులు రూ. 56 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. రూ.18, లక్షలతో సీసీ రహదారి ప్రారంభోత్సవం , రూ, 14 లక్షలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, పీఎసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది. ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది. కొత్తగా ఉద్యోగం ఇచ్చిన కంపెనీలకు ప్రతినెల 3 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం చెల్లించనుంది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కోసం లక్ష కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. ఆర్‌అండ్‌డి రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించడానికి తక్కువ లేదంటే.. 0 వడ్డీరేట్లతో దీర్ఘకాలిక ఫైనాన్స్‌న? ప్రభుత్వం ఇవ్వనుంది. తమిళనాడు పారమాకుడి-రామంతపురం సెక్షన్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 1,853 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది.

## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు

కర్ణాటక సర్కారులో త్వరలో నాయకత్వ మార్పు జరగబోతోందని, సిద్ధరామయ్య ను తొలగించి సీఎం పదవిని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు కట్టబెట్టబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఇవాళ కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కావడం ఆ ప్రచారానికి మరింత ఊపు తెచ్చింది. ంం

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద.



**నంద్యాల :** ఇన్ ఫ్లో : 1,00,085 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో : నిల్. పూర్తి స్థాయి నీటిమట్టం : 885 అడుగులు. ప్రస్తుతం : 874.30 అడుగులు. పూర్తి స్థాయి నీటి నిల్వ : 215.7080 టీఎంసీలు. ప్రస్తుతం : 160.5282 టీఎంసీలు. కుడి,ఎడమ విద్యుత్ కేంద్రాలలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి.

## సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

**లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ,జూలై 01 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సామాజిక భద్రత పెన్షన్లు పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామని సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ అన్నారుసామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామంలో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కొవ్వూరు వెంకటమ్మకు వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు విభిన్న ప్రతిభావంతురాలు నాగన్న గారి ఆదెమ్మకు రూ.6 వేలు, పోలియో వ్యాధిగ్రస్తురాలు బుక్కచెర్ల నల్లమ్మకు రూ.15 వేలు కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఎంపిపి గాయత్రి దేవి, ఎంపిడివో నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి శ్రీమతి వాసుకి (పాకీజా)కి పవన్ కళ్యాణ్ రెండు లక్షల ఆర్థిక సాయం

**నటి దీనస్థితికి చలించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు**





**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 1:** సినీనటి శ్రీమతి వాసుకి పాకీజా ఆర్థిక ఇబ్బందులను చూసి చలించిన పవన్ కళ్యాణ్ తరపున రూ.2 లక్షలు సాయం అందించిన శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సినీ నటి శ్రీమతి వాసుకి (పాకీజా)కి ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆప్త హస్తం అందించారు. ఆమె దీన స్థితి తెలిసి చలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ. 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళగిరి మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్ గారు, పి.గన్నవరం శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు పాకీజాకు అందజేశారు. పవన్ కళ్యాణ్ చేసిన సాయానికి పాకీజా గారు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నవాడైనా ఎదురుగా ఉంటే కాళ్లు మొక్కుతానంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఆర్థిక పరిస్థితి గురించి నిన్ననే శ్రీ పవన్ కళ్యాణ్ గారి కార్యాలయానికి తెలియజేశాననీ, తక్షణం స్పందించి తగిన విధంగా ఆర్థిక సాయం అందించారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

# ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





**పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రసాద్**

**30రోజుల్లో కాదు 15రోజుల్లోనే పూర్తి చేసి నెంబర్ వన్ గా నిలుద్దాం**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. డివిజన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీలలోని నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలో మనం చేసిన అభివృద్ధి గురించి.. ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నగరంలో 292 బూత్ లు ఉన్నాయని ప్రతి బురీత్ ఇన్ ఛార్జ్ దీనికి బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రతిరోజు 30ఇళ్లకు తగ్గకుండా వెళ్లి.. ప్రతి ఇంట్లో మూడు నుంచి ఐదు నిమిషాలు సమయం కేటాయించాలన్నారు. మనం ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. అలాగే గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ఆ విధ్వంసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే కూడా తెలుసుకోవాలని సూచించారు. డివిజన్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అలాగే క్లస్టర్ ఇన్చార్జిలు కూడా ఇందులో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను అలాగే ఎక్కడెక్కడ మనం పర్యటించామన్నది.. పార్టీ ఇచ్చిన యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొత్తం ఈ కార్యక్రమాన్ని పార్టీ నిశితంగా పరిశీలిస్తోందని దీనిని పార్టీ నాయకులు గమనించాలని సూచించారు. అలాగే పాత, కొత్త నాయకులందరూ కలిసి సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా జగన్ చెబుతున్న అబద్దాల గురించి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ జీవిత కాలం అబద్దాలు చెబుతూనే ఉంటారని ఈ ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో తీసుకొచ్చారన్నారు. 8లక్షల 50 వేల ఉద్యోగాలు యువతకు ఇచ్చారన్నారు. మన జిల్లాలో 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. రాప్తాడులో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే అదే స్థానంలో రేమండ్ పరిశ్రమను తీసుకొచ్చారని దీని ద్వారా 5వేల మందికి ఉపాధి కూడా కల్పించాలన్నారు. గత ఐదేళ్లలో రౌడీ షీటర్, గంజాయి వంటి వాటితో క్రైమ్ రేట్ ఏ విధంగా ఉంది.. ఇప్పుడు వాటిని పూర్తిగా నియంత్రించి నేరాలను ఎలా తగ్గిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీల సంక్షేమం కోసం 45 వేల కోట్లు కేటాయింపులు వంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# 200 ఉన్న పింఛన్ ని 4వేల వరకు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే







**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1 :** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన తేడాను ప్రజలు గమనించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ.. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. 15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి ఆయన్న పరామర్శించి.. పింఛన్ అందజేశారు. ఆ తర్వాత అతని ఇంట్లోనే ఎమ్మెల్యే సునీత స్వయంగా టీ చేసి.. అందరికీ అందజేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా.. అది మార్చడానికి అనుమతులు, అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెండు వందలు ఉన్న పింఛన్ ను నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 5వేలు మాత్రమే ఇచ్చే వారని.. దానిని 15వేలు చేశారన్నారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గంలోనే 46వేల 628మందికి ప్రతి నెల 21కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే తల్లికి వందనం కింద 40కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశారన్నారు. పిల్లలకు 5కోట్లరూపాయల విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశామన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారని.. వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. మనం చేస్తున్న ఈ మంచి ప్రతి కార్యకర్త, బూత్ ఇన్ ఛార్జి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మనం ఏం చేశాం.. రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నాము, ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా వంటి అన్ని అంశాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు టీడీపీ హయాంలో వచ్చిన జాకీ పరిశ్రమను తోపు సోదరులు కమీషన్ల కోసం బెదిరించి వెళ్లగొట్టారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాకీ స్థానంలో రేమండ్ ను తీసుకొచ్చామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

# డ్వాక్రా మహిళలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందండి

**కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ డివిజన్ లో డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన సదస్సు**


**టిడిపి నాయకుడు నాదెండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు**






**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 1:** ఎన్టీఆర్ జిల్లాలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాల్లో వున్న మహిళలకు కుటీర పరిశ్రమలపై అవగాహన కార్యక్రమల ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని ఎన్.ఐ.ఆర్.డి. ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, టిడిపి నాయకుడు గద్దెక్రాంతి అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ దిశా నిర్ధేశం మేరకు తూర్పు నియోజకవర్గం 11వ డివిజన్ తెలుగుదేశం నాయకుడు నాదెండ్ల రాజేష్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం కనకమేడ రవీంద్ర కుమార్ కమ్యూనిటీ హాల్ లో 9 స్లం సమాఖ్యల ఫెడరేషన్ (ఎస్.ఎల్.ఎఫ్) లో వున్న డ్వాక్రా సంఘ సభ్యులకు కేశినేని ఫౌండేషన్ ద్వారా కుటీర పరిశ్రమలపై అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. డ్వాక్రా మహిళలకు ఆసక్తి వున్న కుటీర పరిశ్రమల వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి నాయకుడు గద్దెక్రాంతి, ఎన్.ఐ.ఆర్.డి. ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్న సీఎం చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో గ్రామ,పట్టణాల పరిపూర్ణ వికాసం కోసం, తద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, కుటీర పరిశ్రమలైన బ్యూటీషియన్స్ కోర్స్, మగ్గం వర్క్స్ , కుట్టు మిషన్, ఇస్తారాకుల తయారీ , కాటన్ బ్యాగ్స్, పేపర్ బ్యాగ్స్, సోలార్ రూఫ్ టాప్ , సోలార్ డ్రైయర్లు, ప్యాకింగ్ మిషన్ వంటి వాటిల్లో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ శిక్షణ ఇప్పిస్తారని తెలియజేశారు.అందరి అనుకూలంగా వుండే ప్రదేశంలో కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి , ఈ సెంటర్స్ లో మహిళలకు కావాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ , కుటీర పరిశ్రమలపై శిక్షణ కార్యక్రమాలు ఇస్తారని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో కూడా కేశినేని ఫౌండేషన్ సహాయం అందిస్తుందన్నారు. టిడిపి యువనాయకుడు గద్దె క్రాంతి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా మహిళలకు అండగా ఉంటుందన్నారు. ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ కల్పించారని, దాని కొనసాగింపుగా చంద్రబాబు నాయుడు మహిళలను ఆర్థికంగా చైతన్యవంతం చేసేందుకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేశారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మహిళల అభ్యున్నతికి అధికంగా ప్రాధాన్యత - నిస్తున్నారని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, డ్వాక్రా సంఘాల జిల్లా అర్బన్ అధ్యక్షురాలు కె.మీనాక్షి, తూర్పు నియోజకవర్గ సి.డి.వో ఉమామహేశ్వరి, సి.వో ప్రసాద్, ఎస్.ఎల్.ఎఫ్. ఓ.బిలతో పాటు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా మాధవ్ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 01:** విజయవాడ ఎస్ ఎస్ కన్వెషన్ ఫంక్షన్ హాల్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ కి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీలు, బిజెపి ఎమ్మెల్యేలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కి డాక్టర్స్ డే శుభాకాంక్షలుతెలిపిన టిఎఆర్ స్కూల్ యాజమాన్యం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 01:** డాక్టర్స్ డే సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి అనపర్తి టిఎఆర్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.

**అంకుశం ప్రతినిధి,ఉరవకొండ, జులై 01** :అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ విరి విరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.., పేర్కొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు ఉరవకొండ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ తిప్పే నాయక్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఉరవకొండ మండల ప్రత్యేక అధికారిణి ఖుష్బూ కటోరీ,తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ ల లో కలిసి మంగళవారం ఉదయం ఉరవకొండనియోజకవర్గం,ఉరవకొండ మండలం,వెలిగొండ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం మరియు వెలుగొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెంచన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వెలుగొండ గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం వెలుగొండ గ్రామంలోని 2025 జులై నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోషా పెంచన్లు పంపిణీ కార్యక్రమం పాల్గొని, పి. గోవిందరాజులు, జి. సిద్ధప్ప, డి. బొజ్జనులకు డిజేబుల్ పెన్షన్లను, పి. వీణమ్మకు వితంతు పెన్షన్ ను, మరియు పి. సుంకమ్మ, జె. పార్వతమ్మలకు ఓల్డ్ ఏజ్ పెన్షన్లు జిల్లా కలెక్టర్ పంపిణీ పంపిణీ చేశారు. ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వము నుండి ఎలాంటి సహాయం అవసరం కావాలని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో త్రాగునీటికి చాలా ఇబ్బందిగా ఉందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే గ్రామంలో నీటి సమస్య రాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏ ఈని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రేషన్ షాపు తనిఖీ చేసి ఉమాదేవి అనే మహిళకు రేషన్ బియ్యాన్ని కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం వెలుగొండ గ్రామ పంచాయతీ కి సంభందించి (బృందావనం) చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం నందు రూ 56,271 తో అదనంగా మూడు చెత్త నింపుటకు తొట్లు నిర్మాణానికి





భూమి పూజ చేసి, మొక్కలు నాటారు. ఈ గ్రామంలో లోఎక్కడ కూడా చెట్లు లేవని గ్రామంలోని ప్రజలు అందరు మొక్కలు నాటాలని,మొక్కలు ఎక్కువగా ఉంటేవర్షాలు కురుస్తుయాని, అప్పుడు భూగర్భ జలాలు పెరుగుతాయని, అందుకోసం అందరూ మొక్కలు నాటి వాటి పెరుగుదలకు బాధ్యత తీసుకోవాలని గ్రామస్థులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉరవకొండ మండల కేంద్రం చేరుకొన తహశీల్దార్ కార్యాలయంలో ని రికార్డు రూమ్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు,తహశీల్దార్, ఎంపిడిఓ,డ్వామా పి డి,ఏ పి ఓ,గ్రామీణ నీటి సరఫరా ఏ ఈ, పంచాయతీ సెక్రటరీ, మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గం మరియు మండల ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటించి మండల స్థాయి అధికారుల తో సమావేశాలు నిర్వహించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు.వెలిగొండ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా ఏ ఈని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి సోక్ ఫిట్స్ (ఇంకుడు గుంతలు) పామ్ పాండ్స్ ఏర్పాటు చేయాలని,పెద్ద ఎత్తున మొక్కలునాటించాలని డ్వామా పి డి ని ఆదేశించారు. మండల కేంద్రంలో శానిటేషన్ ప్లాన్ కు సంబందించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని,స్వచ్ఛంద్ర కు సంబంధించి ప్రపోజల్స్ తయ్యారు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. అంతకుముందు వెలిగొండ గ్రామం నందు జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు వెలుగొండ గ్రామంలో పేదలకు సేవ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,ముందుగా ఈ గ్రామంలో పెంచన్లు పొందుతున్న 5 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారికి పింఛన్లు పంపిణీ చేసి వారికి సంక్రాంగా ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలుసుకొని,ఆ కుటుంబాలకు ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులు ఉంటే వాటికి సంబంధించి అధికారుల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులతో కలసి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా,త్రాగు నీటి సౌకర్యాలకు సంబంధించి చర్చించడం జరిగిందని,ఈ గ్రామానికి ప్రభుత్వం ద్వారా వచ్చే పనులంటిని సకాలంలో చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ పి ఓ.సుజాత,పంచాయతీ సెక్రటరీ వంశీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు, యం పి పి.నరసింహులు, టి డి పి మండల కన్వీనర్ విజయ భాస్కర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.

పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం ప్రతినిధి/పుట్టపర్తి జూలై 01:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విజన్ కలిగిన నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కొడవ గాని పల్లి, మైలేపల్లి , కొత్తచెరువు ,బుక్కపట్నం , పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి బడే నాయక్ తండ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రికి కూటమి పార్టీల పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక విజన్ కలిగిన నేత ముఖ్యమంత్రి కావడం వల్ల అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. గత 15 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని అన్నారు .అలాంటి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జులై రెండు నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతుందన్నారు అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో బుధవారం అమడకూరు మండలం కసముద్రం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శ్రీకారం చుడతారని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. , మాల మనోహర్, అబ్దుల్లా , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలు జనంకు వివరించండి

గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం

'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ తదితరులు







**అంకుశం న్యూస్ గుంతకల్ జులై 1:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు నాయుడు ప్రజల్ని మరోసారి మోసం చేశారని హామీలు అమలు చేయకుండా వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతూ భయపెడుతున్నారని ఎవరు భయపడరని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' కార్యక్రమంపై అవగాహన కల్పించిన నాయకులు గుంతకల్లులో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలవడమే లక్ష్యంగా పని చేయాలి. 2029లో అధికారంలోకి రాగానే పొలిటికల్ గవర్నెన్స్ ఉంటుంది. ఇది జగన్ మాట. అధికారం కోసం కాదు.. ప్రజలకు మంచి చేయడం కోసం మన పార్టీని అధికారంలోకి తీసుకురావాలి. 2024 ఎన్నికల్లో మనకు 40 శాతం ఓట్లు వచ్చాయి. 11 సీట్లే వచ్చాయి. కానీ ఎక్కడా కుంగిపోలేదు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం. రైతాంగం సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళనలు చేశాం. అని అనంత వెంకట్రాం రెడ్డి అన్నారు మాజీ మంత్రి శైలజా నాథ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటు. కూటమి విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు మోసాలను వివరిస్తూ "వెన్నుపోటు దినం" కూడా చేశాం. చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఈ పథకాల విలువ అక్షరాలా రూ.81 వేల కోట్లు. ఏడాదిగా ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బకాయి ఉంది. అని శైలజానా తన్నారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం వల్లే తల్లికి వందనం పథకాన్ని అమలుల్లోకి తెచ్చారు. అది కూడా పూర్తి స్థాయిలో అందించలేదు. హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. అని మాజీ మంత్రి శైలజనాథ్ ధ్వజమెత్తారు.. చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది. అందుకే జగన్‌ను, వైఎస్ఆర్‌సీపీని భూస్థాపితం చేస్తానంటున్నాడు. పడుకున్నా.. నిద్రలేచినా చంద్రబాబుకు జగనే గుర్తుకొస్తున్నాడు. జగన్నామస్మరణ చేయనిదే చంద్రబాబుకు పొద్దుగడవదు. కేసులుకు ఎవరూ భయపడొద్దు.. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం గతంలో జగన్ మంత్రివర్గంలో పని చేశారు. కానీ నేడు వైసీపీ కార్యకర్తలను బెదిరిస్తున్నారు. జయరాంను కర్నూలులో కొడితే గుంతకల్లులో పడ్డారు. ఇక్కడ కొడితే ఆలూరు కాదు.. రాజకీయంగా ఎక్కడా స్థానం ఉండదు. కార్యకర్తలు ఎవరూ భయపడొద్దు. విభేదాలు ఉంటే పక్కన పెట్టండి. పోలీసుల బెదిరింపులకూ ఎవరూ భయపడొద్దు. చట్టం అందరికీ వర్తిస్తుంది. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎంతవరకైనా వెళ్తాం. అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని వెళ్తున్నారు. భవిష్యత్‌లో పోలీసులపై కేసులు పెడతాం. మీరు చేసే అన్యాయాలపై కేసులు పెడతాం. మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతాం. అని అనంత వెంకట్రాం రెడ్డి హెచ్చరించారుపోలీసులు మీ విధులను సక్రమంగా నిర్వర్తించండి. ఎస్పీ, డీఐజీలు చెప్పినట్లు పోలీసులు నడుచుకోవాలి. అంతేగానీ ఎమ్మెల్యేలు చెప్పినట్లు కాదు.. రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారాల్లో మునిగిపోతున్నారు. బెల్టు షాపులు విచ్చలవిడిగా పెట్టారు. చివరకు చిన్న పిల్లలను కూడా మద్యానికి బానిస చేస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో ఒక్కో షాడో ఎమ్మెల్యేను పెట్టుకుని అధికారం చలాయిస్తున్నారు. కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు ప్రజలకు వివరించాలి. జగన్ పాలనకు, చంద్రబాబుకు మధ్య తేడాను తెలియజేయాలి. జగన్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించింది. అని అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజమెత్తారు..... ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయాలి. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి అందరూ పని చేయాలి. అని అనంత వెంకట్రాం రెడ్డి అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా ముందుకెళ్దాం.

## ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ని కలిసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి, ఇన్చార్జి మనోజ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 01:** కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో ప్రజావేదిక కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు అనపర్తి టిడిపి ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళను కలిసిన జె.మేడపాడు పిఎసిఎస్ చైర్మన్ ఎస్.పి




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 01:** జెడ్.మేడపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గా నియమితులైన సలాది బాల సుబ్రహ్మణ్యం మంగళవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసారు. తనపై నమ్మకంతో పిఎసిఎస్ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే వేగుళ్ళ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన ద్వారపూడి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ళ ను దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సంఘం మెంబర్లుగా సంగిశెట్టి అమ్మన్న, బి.మధన మోహన రమణారావు లు నియమితులయ్యారు.

## ఆపద్బంధులా టీడీపీ సభ్యత్వం ఉపయోగపడుతోంది

ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అరుణమ్మ కుటుంబం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

ఇటీవల రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త అరుణమ్మ మృతి

టీడీపీ సభ్యత్వం ద్వారా ప్రమాద భీమా 5లక్షలు మంజూరు



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1:** రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు సభ్యత్వం అన్ని విధాలుగా ఆదుకుంది పరిటాల సునీత చొరవతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉండి ఆదుకుంది. కష్ట కాలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అన్నది ఆపద్బంధులా ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన ఆదినారాయణ భార్య అరుణమ్మ మే 6న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కూడేరు – సింగంపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మరణించారు. అయితే ఆమెకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా కింద 5లక్షలు మంజూరైంది. అది అరుణమ్మ కుమార్తె స్వాతి పేరుతో డిపాజిట్ చేశారు. ఈనేపథ్యంలో అరుణమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖం, కష్టంలో ఉన్న ఆ కుటుంబానికి ఈ 5లక్షల పరిహారం అందిందని ఎమ్మెల్యేకు తెలిపారు. తాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీతను ఎప్పటికీ మరువలేమన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇలాంటి సౌకర్యాలతో సభ్యత్వ నమోదును తీసుకొచ్చారన్నారు. అరుణమ్మ ఆరోజు కేవలం వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవడం వలన ఆ కుటుంబానికి ఎంతో ఆదరువు లభించిందన్నారు. ఇలాంటి విధానం తీసుకొచ్చినందుకు ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు...

## పొగాకు వల్ల జరిగే నష్టాలను వివరించండి

" పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, డి యం హెచ్ ఓ .డా ఈ బి దేవి

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 1:** జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి గారి అధ్యక్షతన పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నిర్వహించారు. జులై 1 వ తేదీ నుండి జూలై 21 వరకు పొగాకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన కల్పించబడును. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిగరెట్టు మరియు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చు - కోవాలని పొగాకు మరియు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానిక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మరియు మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్.జి. నారాయణస్వామి మాట్లాడుతూ, పొగాకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేత 21 రోజులు ప్రచారం నిర్వహించి సంతకాలు సేకరించవలెను , మండల విద్యాధికారులు బాధ్యత వహించవలెను అని తెలియజేశారు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారు అలాగే 15 నుంచి 24 సంవత్సరముల వయసు పిల్లలలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు సిగరెట్ ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తులను వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా యువత మారకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దేశ భవిష్యత్తు అగమ్య గోచరం కానుందిఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ %ణతీ% యుగంధర్,పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది త్యాగరాజు, గంగాధర్ , మరియు జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు మరియు ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు ప్రేమ్,కిషోర్, శశి, మౌనిక పాల్గొన్నారు

